

క్రీడా సంరంభం

సందడిగా మొదలైన అండర్ - 23 జాతీయ అథ్లెటిక్స్ పోటీలు

- జేఎన్ స్టేడియంలో హోరాహోరీగా తలపడుతున్న అథ్లెట్లు
- ఆకట్టుకున్న తొలి రోజు ఈవెంట్లు
- పోటీల్లో 900 మందికిపైగా క్రీడాకారులు
- మొత్తం 21 ఈవెంట్లలో పోటీలు
- అబ్బురపరుస్తున్న క్రీడాకారుల ప్రతిభ
- స్టేడియంలోనే 20 కి.మీ. రేస్‌వాక్

5



పోల్ వాల్ట్‌లో పాల్గొన్న అథ్లెట్



లాంగ్ జంప్‌లో పాల్గొన్న అథ్లెట్



వంద మీటర్ల పరుగు పందెంలో అథ్లెట్స్

నగరంలో క్రీడా సందడి మొదలైంది. జాతీయ స్థాయి ఓపెన్ అండర్-23 అథ్లెటిక్స్ పోటీలు గురువారం హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి 937 మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు తెలంగాణ రాష్ట్రం నుంచి 17 మంది అథ్లెట్లు పాలుపంచుకుంటున్నారు. మొత్తం 21 ఈవెంట్లలో మూడు రోజుల పాటు పోటీలను నిర్వహిస్తున్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. జీడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహా శబరీష్ పాల్గొన్నారు. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు హనమకొండలో జరగడం ఇది రెండో సారి. జెఎన్ స్టేడియంలో రూ.8కోట్లతో సింథటిక్ ట్రాక్ నిర్మాణం జరిగిన తర్వాత మొదటి సారిగా ఈ పోటీలు జరుగుతున్నాయి. పోటీల నిర్వహణకు సకల ఏర్పాట్లు చేశారు. తొలి రోజు 10 వేల మీటర్ల పరుగులో లతిక తల్వార్ (రాజస్థాన్) స్వర్ణం, ఆర్తి పావురా (మహారాష్ట్ర) రజతం, ముస్రా గౌరీ (మధ్యప్రదేశ్) కాంస్యం సాధించారు. పురుషుల్లో రిజ్వాన్ (ఇండియన్ యూనివర్సిటీ) స్వర్ణం, సచిన్ యాదవ్ (ఉత్తర్ ప్రదేశ్) రజతం, శివాజీ కసూర (కర్నాటక) కాంస్యం సాధించారు.

- ఆంధ్రజ్యోతి, హనుమకొండ/వరంగల్ స్పోర్ట్స్



10 వేల మీటర్ల పరుగుపందెంలో విజేతలుగా నిలిచిన అథ్లెట్లకు మెడల్స్ ప్రధానం చేస్తున్న ఎంపీ, కలెక్టర్, మేయర్, నిర్వాహకులు

హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహణకు కృషి

- అదే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం
- అథ్లెటిక్స్ పోటీల ప్రారంభోత్సవంలో ఎంపీ కడియం కావ్య

5

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌళిక వసతులు కల్పించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై మండల ప్రత్యేకాధికారులు, వ్యవసాయ, సహకార, ఐకేపీ, పౌర సరఫరాల శాఖ అధికారులు, తహసీల్దార్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకార్యర్థం తాగునీరు, ప్యాడీక్లీనర్స్ వెయింగ్, మాయిశ్చర్ మిషన్లు, గన్ని సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో జరిగే హార్వెస్టింగ్ వివరాలను ముందస్తుగా తెలుసుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, వాతావరణ మార్పులు, చేర్పుల విషయాలు రైతులకు తెలియజేయాలన్నారు. ధాన్యం 17 తేమశాతం వచ్చిన తర్వాత కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనువైన ప్రదేశంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి రైతుల నుంచి ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలను లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్ అధికారులు తనిఖీ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కె.అనిల్‌కుమార్, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, జిల్లా అధికారులు మధుసూదనరాజు, వెంకటేశ్వర్లు, విజయనిర్మల పాల్గొన్నారు.



మద్యం దరఖాస్తుల దాఖలుకు రెండు రోజులే గడువు

6

మానుకోటలో మద్యం టెండర్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎక్సైజ్ పోలీసులు



రచ్చ రచ్చ..

అధికార పార్టీలో మళ్లీ 'కొండా' కలకలం

- వరుస సంఘటనలతో రాజకీయాల్లో సంచలనం
- మేడారం టెండర్లలో మంత్రి పొంగులేటితో బయటపడ్డ విభేదాలు
- వరంగల్‌కు వచ్చిన సీఎంకు స్వాగతం పలికేందుకు రాని మంత్రి
- దేవాదాయశాఖ నుంచి ఆర్‌అండ్‌బీకి మేడారం పనులను మళ్లించిన ప్రభుత్వం
- కొండా ప్రైవేటు ఓఎస్‌డీ సుమంత్ తొలగింపు.. బెదిరింపు కేసులో అరెస్ట్‌కు యత్నం
- రాజకీయాల్లో కాకరేపిన సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు
- రంగంలోకి దిగిన అధిష్ఠానం.. కొండా దంపతులతో చర్చలు

■ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ మళ్లీ హాట్ టాపిక్‌గా మారారు. ఫైర్‌బ్రాండ్ లీడర్లుగా పేరున్న కొండా దంపతులు.. వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. వారి ప్రైవేటు ఓఎస్‌డీ సుమంత్ తొలగింపు ఎపిసోడ్‌లో మంత్రి సురేఖ, ఆమె కూతురు సుస్మితాపటేల్ వ్యవహారశైలి చర్చనీయాంశంగా మారింది. సుమంత్‌ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో పాటు మంత్రులపై సుస్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపుతున్నాయి. అలాగే మంత్రి సురేఖ.. మేడారం టెండర్లలో మంత్రి పొంగులేటి పెత్తనం ఏమిటని ప్రశ్నించటం.. వరంగల్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు రాకపోవటం రాజకీయాల్లో కలకలం రేపింది. సురేఖ తీరుపై గుర్రుగా ఉన్న ప్రభుత్వ పెద్దలు తమదైన రీతిలో 'చర్యలు' తీసుకుంటున్నట్టు కనిపిస్తోంది. మంత్రి సురేఖ ఓఎస్‌డీ సుమంత్‌ను తొలగించటంతో పాటు మేడారంలో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న రూ.101 కోట్ల పనులను ఆర్‌అండ్‌బీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేయడం ఒకరకమైన ఝలక్‌గానే భావిస్తున్నారు.

వివాదాల కొండా...

కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ మహిళగా కొండా సురేఖను సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లోకి తీసుకున్నారు. అయితే మొదటి నుంచి సురేఖకు అప్రాధాన్య శాఖలు ఇచ్చారని భావించారు. సీఎం రేవంత్‌రెడ్డికి సన్నిహితంగా ఉండటంతో మంత్రివర్గ విస్తరణలో కొత్తశాఖలు ఇస్తారని భావించారు. ఈ క్రమంలో పలు సందర్భాల్లో మంత్రి సురేఖ పలువురిపై చేసిన కామెంట్లు వివాదాస్పదంగా మారాయి. సినీహీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపాయి. ఈ మేరకు ఆమె కోర్టులో కేసును ఎదుర్కొంటున్నారు.

మరోవైపు వరంగల్ జిల్లాలో సైతం సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి... ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డిలపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. వారిపై ఉమ్మడి వరంగల్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో పలువురు నేతలు అధిష్ఠానానికి ఫిర్యాదులు చేయటం వరకు వెళ్లింది. భద్రకాళి బోనం విషయంలోనూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే

(మిగతా 5లో..)

సర్కారు ఝలక్

మంత్రి కొండా సురేఖకు ప్రభుత్వం వరుసగా ఝలక్‌లు ఇచ్చింది. మంత్రి పొంగులేటితో వివాదానికి కారణమైన మేడారం పనులను దేవాదాయశాఖ నుంచి తప్పించి బుధవారం రాత్రి ఆర్‌అండ్‌బీ శాఖకు అప్పగించారు. ఈ మేరకు సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. మేడారం గద్దెల ఆధునీకరణ, ప్రాకారం విస్తరణ, రోడ్ల నిర్మాణం కోసం దేవాదాయశాఖకు అప్పగించిన రూ.101కోట్ల పనులు నిర్వహించేందుకు దేవాదాయశాఖ వద్ద సాంకేతికత లేనందున ఆర్‌అండ్‌బీ అప్పగిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే మంత్రి సురేఖ ఓఎస్‌డీగా పని చేస్తున్న సుమంత్‌ను మంగళవారం రాత్రి అకస్మాత్తుగా ప్రభుత్వం తొలగించింది. పర్యావరణ శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా ఉన్న సుమంత్‌ను తొలగించి సురేఖకు ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. ఈ సంఘటన నుంచి తేరుకోకముందే బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని మంత్రి సురేఖ నివాసం వద్ద మఫ్టీ పోలీసులు సుమంత్‌ను అరెస్ట్ చేసేందుకు రావడం రాజకీయంగా తీవ్ర కలకలం రేగింది. సురేఖ తన కారులో సుమంత్‌ను బయటకు తీసుకెళ్లటం, సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు మరింత అగ్గిరాజేస్తున్నాయి. రెడ్డి వర్గం నేతలు తమను అణగదొక్కాలని చూస్తున్నారని సుస్మిత ఆరోపించారు.

గడ్డిమందు తాగి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఆత్మహత్య



సంగం సారయ్య (ఫైల్)

ఇనుగుర్తి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సంగం సారయ్య (64) గడ్డి నివారణ మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ జి.కరుణాకర్ గురువారం తెలిపారు. సారయ్య ఆర్మీలో రిటైర్డ్ అయి.. మద్యానికి అలవాటుపడి ఆరోగ్యం క్షీణించిందని ఎస్ఐ వివరించారు. ఈ క్రమంలో మద్యం తాగేందుకు వెళుతుండగా కుటుంబసభ్యులు అడ్డు చెప్పారు. దీంతో తనను మద్యం తాగకుండా కుటుంబసభ్యులు అడ్డు చెబుతున్నారని మనస్థాపం చెందిన సారయ్య బుధవారం ఉదయం తన చెల్కవద్ద గడ్డి నివారణ మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఆయన్ను మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ బుధవారం అర్ధరాత్రి ప్రాంతంలో మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

నేడు డయల్ యువర్ డీఎం

తొర్రూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : తొర్రూరు ఆర్టీసీ డిపో పరిధిలోని వివిధ రూట్‌లలో సమస్యల పరిష్కారం, సలహాలు, సూచనల కోసం డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ పద్మావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆయా రూట్‌లలో ప్రయాణీకులు సలహాలు, సూచనలు తెలియజేయాలని మరిన్ని వివరాలకు ఫోన్ : 99592 26053 నంబరుకు కాల్ చేయాలన్నారు.

WANTED
VMR HOSTEL
రాంపూర్, వరంగల్ నందు పని చేయుటకు
• WARDEN (M/F)
• వంట మనిషి
వెంటనే కావలెను.
Cell: 6305230720

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్‌సారథిరెడ్డి



మల్యాల కేవీకే ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నేతలు

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మల్యాల జేవీఆర్ ఉద్యాన పరిశోధన స్థానం హెచ్‌ఆర్‌ఎస్‌లో పనిచేసే టైంస్కేల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మల్యాలలోని కృషి విజ్ఞాన కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్‌సారథిరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఉద్యోగ విరమణ వయస్సు 61 సంవత్సరం వరకు టైంస్కేల్ కార్మికులకు కూడా వర్తింప చేయాలన్నారు. టైంస్కేల్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ప్రమాద, సహజ మరణానికి కూడా రూ.10 లక్షలు చెల్లించాలన్నారు. రూ.3 లక్షల గ్రాడ్యువిటి ఇవ్వాలని, దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాలకు, ఔట్ సోర్సింగ్, దినసరి వేతన కూలీల్లో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే దశలవారీగా ఉద్యమిస్తామని, శుక్రవారం మహబూబాబాద్‌లోని ఉద్యాన కళాశాల ఎదుట ఆందోళన నిర్వహిస్తామని చెప్పారు. ఛలో సిద్దిపేట కార్యక్రమాన్ని కూడా చేపడుతామన్నారు. ఈ సమస్యల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ధర్నా అనంతరం ఉద్యానవనశాస్త్రవేత్త ప్రశాంత్‌కుమార్‌కి అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, వెలుగు శ్రావణ్, పెరుగుకుమార్, వీరవెల్లి రవి, శ్యాంప్రసాద్, శ్రీరాములు, ఇమామ్, హుస్సేన్, షరీఫ్, చింతకాయల వెంకన్న, సూరయ్య, మహబూబి, ఐలమ్మ, ఎల్లయ్య పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర నిర్ణయించడంలో కేంద్రం విఫలం

- అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : రైతుల పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించి, అమలు చేయడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని అఖిల భారత ఐక్య రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకర్ ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్లలో అమ్మడానికి వస్తే దళారులు ఇష్టారాజ్యంగా పంటను కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహబూబాబాద్‌లోని మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటలకు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి ఆవుల కట్టయ్య మాట్లాడుతూ సీసీఐ, మార్క్‌ఫెడ్ ప్రభుత్వ రంగ సంస్థలు పత్తి, మొక్కజొన్న పంటలను కొనుగోళ్లు చేపట్టడం లేదన్నారు. పత్తి, మొక్కజొన్న రైతుల పట్ల అనుసరిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 17, 18 తేదీల్లో మండల కేంద్రాల్లో ఆందోళన నిర్వహిస్తున్నామని, 23న జిల్లా కేంద్రంలో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా మార్కెట్‌లలో తూకాల్లో కూడా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. భారీ వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.35 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముల్కూరి జగ్గన్న, ఈక బిక్షం, రంగయ్య, ఎల్లయ్య, పాపయ్య, కొమురయ్య, రమేష్ పాల్గొన్నారు.

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి
- అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ.
Rs.170/-
ప్రతి మంగళవారం & శుక్రవారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ.
Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411172, 9985411677,
వరంగల్ : 9949638376, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985418040, జయశంకర్ : 9985401232
నర్సంపేట : 9949638376



స్తూపాన్ని ఆవిష్కరించి కొబ్బరికాయ కొడుతున్న ఎస్పీ కిరణ్‌ఖరే

ఎస్పీ కార్యాలయంలో అమరవీరుల స్థూపం ఆవిష్కరణ

కృష్ణకాలనీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు మరవీరుల స్థూపాన్ని ఎస్పీ కిరణ్‌ఖరే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీసు సిబ్బంది ప్రజల రక్షణలో కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్‌కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

యువతిపై దాడి చేసి నగదు చోరీ



విచారణ చేస్తున్న సీఐ సత్యనారాయణరెడ్డి

జనగామ రూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): యువతిపై దాడి చేసి రూ.20వేల నగదు చోరీ చేసిన ఘటన జనగామ మండలం చౌడారంలో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్సై భరత్ ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సీఐ సత్యనారాయణ కథనం ప్రకారం.. చౌడారానికి చెందిన దంపతులు పనినిమిత్తం వేరే ఊరికి వెళ్లారు. ఇంట్లో ఇంటర్ చదువుతున్న కూతురు ఉండగా, ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి బీరు సీసాలతో దాడి చేసి బీరువాలో ఉన్న రూ.20వేలను అపహరించారు. ఈ దాడిలో యువతికి స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

పహల్గామ్‌లో బతుకమ్మ ఆడిన మహిళలకు ఎమ్మెల్సీ కవిత సన్మానం



ఎమ్మెల్సీ కవితతో బాలాజీ టూర్ గ్రూప్ సభ్యులు

జనగామ కల్చరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): క్లిష్ట పరిస్థితుల్లో జమ్మూ-కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో బతుకమ్మ ఆడిన మహిళలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం సన్మానించారు. జనగామలోని బాలాజీ టూర్ గ్రూప్ మహిళలు గతనెల పహల్గామ్‌ను సందర్శించి బతుకమ్మ పండుగ నేపథ్యంలో అక్కడి పూలను సేకరించి బతుకమ్మ ఆడారు. ఈనెల 15న గ్రూపు సభ్యులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గ్రూపు సభ్యులకు తెలంగాణ రుచులతో వంటకాలను సిద్ధం చేసిన కవిత వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో బుర్ర లలిత రమేష్, శివగారి రజిని కిరణ్‌కుమార్, మరియాల మంజుల రమేష్, పాశికంటి సుజాత యాదగిరి, భోంపల్లి సుజాత సంతోష్, పద్మ గుణవర్ధన్, బుక్క రుక్మిణి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



WANTED

★ Multinational Company part time/Full time work Trainnig /Support Given. Contact 8500342432

AJW-243528

WANTED

★ Wanted Video Editor (2), Lady Telecallers (3). Contact. No: 9848947602, Hanamkonda

AJW-436

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677

వరంగల్
9949638376
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9949638376

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232

HOUSE FOR SALE

★ ఖాజీపేట, దర్గా దగ్గర, యాదవనగర్‌లో, గవర్నమెంట్ హైస్కూల్ ప్రక్కన NITకి 1కి.మీ. దూరంలో ఇ.నెం: 24-2-83, 4 రూములు గలది ఉత్తరం 39 ఫీట్ రోడ్ గల ఇల్లు అమ్మబడును. 7995640337

AJW-243521

వైన్ షాప్ టెండర్ అవకాశం

★ హనుమకొండ, వరంగల్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వైన్ షాప్ టెండర్ కోసం General Category (Open) పెట్టుబడిదారులను కోరుతున్న Scheduled Caste కోటా హోల్డర్. డ్రా కేటాయించినట్లయితే వ్యాపార సామర్థ్యాన్ని అన్వేషించడానికి నాతో భాగస్వామ్యం చేసుకోండి. రాకేష్ సంప్రదించండి :9849170862

AJW-3201

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి



స్టడీ మెటీరియల్స్ అందజేసిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

పెద్దవంగర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ వంతు సహకారం అందించాలని హెచ్‌ఎం విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి తొర్రూరు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్, పరీక్ష సామగ్రి, 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎస్ సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌తో పాటు రూ.10వేలు విలువ చేసే కార్డులెస్ మౌత్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. నవ సమాజ నిర్మాణానికి లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి తొర్రూరు సేవలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు ముఖ్యంగా విద్యాభ్యాసంతో పాటు జీవిత విలువను తెలుసుకోవాలని, వాటికి అనుణంగా సమాజంలో నడవడికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి తొర్రూరు అధ్యక్షులు శ్రీదేవిరెడ్డి, ప్రతినిధులు పద్మావతి, ఉమారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాలి కుంటు వ్యాధి టీకాలను రైతులు వినియోగించుకోవాలి



పశువులకు టీకాలు వేస్తున్న జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి కిరణ్ కుమార్

మరిపెడ రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు జరుగుతున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని రైతు అందరూ వినియోగించుకోవాలని జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి కిరణ్‌కుమార్ సూచించారు. గురువారం మరిపెడ మండలంలోని తానంచర్ల, ఆనేపురంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ గాలికుంటు వ్యాధి ఆఫ్తోస్ వైరస్ వల్ల రెండు గిట్టలు కలిగిన పశువుల్లో సోకుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో 106 ఫారెన్ హీట్ వరకు జ్వరం ఉంటుందని తెలిపారు.. చూడి పశువులైతే ఈడుచుకొని పోవడం, పాలిచ్చే పశువుల్లో ఉత్పాదక శక్తి తగ్గుతుందని తెలిపారు. ఈ వ్యాధిని వందశాతం టీకాలతో నివారించవచ్చన్నారు. ఈ టీకాల కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎడ్జర్ల పశువైద్యాధికారి మనోహర్ కృష్ణకుమార్, వైద్య సిబ్బంది రామ్‌ధన్, గోపాల మిత్రులు లక్షాధికారి. శ్రీను, రైతులు పాల్గొన్నారు.

బీసీల బంద్‌ను విజయవంతం చేయాలి

తొర్రూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న డిమాండ్‌తో బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపునకు సీపీఐ, ఐక్య బీసీ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓమ బిక్షపతి, బందు మహేందర్ అన్నారు. గురువారం తొర్రూరులో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలన్నారు. సామాజికంగా, రాజకీయంగా వెనకబడిన బీసీ కులాలు ఉన్నాయని, వారందరికీ రిజర్వేషన్లు అమలైతే సమాన అవకాశాలు కలుగుతాయన్నారు. రిజర్వేషన్లు అమలు చేయాలని చేపట్టిన బంద్‌కు ప్రజా సంఘాలు, వ్యాపార వర్తక సంఘాలు, వాణిజ్య సంఘాలు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, వెంకన్న, యాకయ్య తదితరులు ఉన్నారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

తాడ్వాయి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడారం సమ్మక్క- సారలమ్మల మహాజాతర అభివృద్ధి పనులలో భాగంగా కొనసాగుతున్న రహదారుల విస్తరణ పనులకు భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు, పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో గురువారం ఆంధ్రజ్యోతితో రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో స్థానిక రైతులకు నష్టం వాటిల్లే పనులు చేపట్టవదని అన్నారు. కనీస సమాచారం లేకుండా భూములు గుంజుకునే ప్రయత్నం అధికారులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తహసీల్దార్ సర్వే నిర్వహించి భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించేలా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా రైతుల భూ ముల్లో రోడ్ల విస్తరణ అభివృద్ధి పనులు చేపడితే నిర్వాసిత రైతులు ఆందోళనలకు దిగాల్సి వస్తుందన్నారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి



భరత్‌నాయక్ (ఫైల్)

నెల్లికుదురు, అక్టోబర్ 16 (ఆంధ్రజోతి) : ఇసుక ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శ్రీరామగిరి స్టేజీ సమీపంలో గురువారం రాత్రి జరిగింది. ఎస్సై సీహెచ్.రమేష్‌బాబు కథనం ప్రకారం. తొర్రూరు మండలం దుబ్బతండాకు చెందిన దారవత్ వెంకన్న- సుజాత దంపతుల కుమారుడు భరత్‌నాయక్ (25) కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వ్యక్తి గత పనుల కోసం మహబూబాబాద్‌కు బైక్‌పై వెళ్లి తిరిగి దుబ్బతండాకు వస్తున్నాడు. ఈ క్రమంలో నెల్లికుదురు మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన తుప్పతూరి వీరస్వామి ఆకేరువాగులో ఇసుక లోడు చేసుకొని మహబూబాబాద్ వైపుకు అతివేగంతో నడుపుతూ బైక్‌ను ఢీకొట్టడంతో భరత్‌నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి దారవత్ వెంకన్న ఫిర్యాదు మేరకు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని డ్రైవర్ వీరస్వామిపై కేసు నమోదు చేసి భరత్‌నాయక్ మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించినట్లు ఎస్సై రమేష్ బాబు పేర్కొన్నారు.

గుండెపోటుతో మహిళ మృతి



బోడా మీరాబాయి (ఫైల్)

మరిపెడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : గుండెపోటుతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన గురువారం మరిపెడ మునిసిపాలిటీలోని బోడా అమృతం డాలో చోటు చేసుకుంది. ఆ తండాకు చెందిన బోడా మీరాబాయి (62) గుండెపోటుకు గురికాగా, బాధిత కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లే లోపు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జిల్లా కాంగ్రెస్ నేత వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, యువ నాయకులు అభినవ్‌రెడ్డి తదితరులు వేర్వేరుగా పరామర్శించారు.

రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పాలి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వరల్డ్ హెరిటేజ్ క్యాంపు సందర్శన



వలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి సీతక్క

వెంకటాపూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేటలో ఉన్న హరిత కాటేజ్‌లో నిర్వహిస్తున్న వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ క్యాంపును గురువారం మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా వలంటీర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ తన జీవితంలో ఏ విధంగా ఈ స్థితికి వచ్చాను.. ఇక్కడున్న ప్రాంత ప్రాముఖ్యత గురించి తెలుసుకోడానికి వచ్చిన అందరికీ అభినందనలు తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న ప్రతీ అంశంపై మీ ప్రదేశాల్లో కాకతీయుల గురించి వివరించాలన్నారు. ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ వరుసగా నాలుగోసారి వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ సంవత్సరం వివిధ దేశాల నుంచి విద్యార్థినీవిద్యార్థులు వచ్చి కాకతీయుల కళాసంపద, వారసత్వం, వాటిని ఎలా కాపాడుకోవడం అనే అంశాలపై, వాటి ప్రాముఖ్యతను తెలుసుకుంటున్నారని అన్నారు. అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ మాట్లాడుతూ పర్యాటక రంగం ప్రజలకు ఏ విధంగా దోహదపడుతుందో వివరించారు. శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ వెంకటరెడ్డి, ఎన్ఐటీ నుంచి వచ్చిన జాగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టంపై, సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ వైఎల్.శ్రీనివాస్‌లు వలంటీర్లకు టూరిజం కల్చరల్ హెరిటేజ్‌పై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు పాల్గొన్నారు.



అరుదైన నల్లరెక్కల గద్ద

వాజేడులో అరుదైన పక్షి

వాజేడు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలో గురువారం అరుదైన పక్షి కనిపించింది. మండలంలోని గుమ్మడిదొడ్డిలో ఓ రైతు పొలం వద్ద ఈ పక్షి స్థానికుల కంట పడింది. వింత ఆకారంలో ఉన్న పక్షి పేరు బ్లాక్ వింగ్‌డ్ కైట్(నల్లరెక్కల గద్ద).. దీనిని శాస్త్రీయంగా ఎలానస్ కెరులస్ అని పిలుస్తారని నిపుణులు తెలిపారు. స్థానికులు మాత్రం అడవి రామదాసు అని పిలుస్తారని పేర్కొన్నారు. ఈ పక్షి కళ్లు చూడటానికి ఎర్రగా ఉంటాయి. కాళ్లు పసుపు వర్ణంలో రెక్కలు పెద్దగా ఉన్నాయి. చూడటానికి పావురంలా అనిపించినా బలమైన పక్షిలా ఉంటుందని స్థానికులు తెలిపారు. ఎలుకలు, చిన్న పక్షులు, పురుగులు దీని ఆహా రంగా తీసుకుంటుందని నిపుణులు తెలిపారు. దేశంలో అరుదుగా మాత్రమే ఈ పక్షలు కనిపిస్తాయని పలు వురు తెలిపారు. ఈ పక్షిని చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా

నర్మెట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రైతులకు సూచించారు. గురువారం హన్మంతాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కేంద్రం వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని నిర్వాహకులు ఎమ్మెల్యేను కోరగా, సంబంధిత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో నూరోద్దిన్, తహసీల్దార్ మోహసీన్ ముజ్జబా, ఏపీఎం ప్రమీల, డీసీసీ అధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, మార్కెట్ డైరక్టర్లు ఏసళ్ల అంజయ్య, లక్ష్మి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, సీసీలు శంకర్, శ్రీనివాస్, ఉమాదేవి నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా బాలికల కరాటే పోటీలు

ములుగు రూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ములుగులోని బండారుపల్లి రోడ్డులో ఉన్న గిరిజన భవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 14, 17 బాలికల కరాటే పోటీలు గురువారం జరిగాయి. ములుగు ఎంఈవో వజ్జ తిరుపతి, ఎస్సై వెంకటేశ్వర్లు ఈ పోటీలను పరిశీలించారు. బాలికలకు ఆత్మరక్షణ కోసం నేటి సమాజంలో కరాటే అవసరమన్నారు.. ఇక్కడ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి 250 మంది విద్యార్థినులు, 50 మంది కోచ్‌లు హాజరయ్యారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

తొర్రూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): టీఎస్‌యూటీఎఫ్ తొర్రూరు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు ఎస్. మురళీకృష్ణ తెలిపారు. గురువారం తొర్రూరులోని యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేసినట్లు తెలిపారు. అధ్యక్షుడిగా ఎమ్డీ. రఫీ, ప్రధాన కార్యదర్శిగా చైతన్య, ఉపాధ్యక్షుడిగా ఇ.మల్లయ్య, కె.రాధాదేవి, కోశాధికారిగా పి. యాకేందర్, కార్యదర్శులుగా సీహెచ్.శంకర్, కె. మమతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేయాలన్నారు.



రఫీ



చైతన్య

తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

● కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి ● మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్



ఏటూరునాగారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనలో భాగంగా ఈనెల 18న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించే లక్ష్యంతో ఈ నెల 18న జరగబోయే రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని ప్రజలకు, అన్ని పార్టీలకు, సంఘాలకు, ప్రజాస్వామిక వాదులకు, మేధావులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మనువాద ఫాసిస్టు నియంతృత్వాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. రాజ్యాంగాన్ని పక్కన పెట్టి మనుస్మృతిని, వర్ణ వ్యవస్థ భావాజాలాన్ని ప్రచారం చేస్తోందని జగన్ ఆరోపించారు. ఆదివాసీ, దళిత, వెనుకబడిన కులాల, మైనార్టీల అస్తిత్వాన్ని, సంస్కృతిని, భాషను నిర్మూలించే విధంగా పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ శతజయంతి సందర్భంగా రూ. 100 నాణెం, పోస్టల్ స్టాంపును విడుదల చేయడం స్వతంత్ర పోరాటంలో విద్రోహ పాత్ర పోషించిన ఆర్ఎస్ఎస్ అధికార పీఠంపై అధిష్ఠించినట్లు స్పష్టమైందని వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్ కోరుతూ శాసనసభలో బిల్లును పాస్ చేసి కేంద్రానికి పంపించిందని, జీవో 9 ని కూడా విడుదల చేసిందని ఆయన గుర్తు చేశారు. స్థానిక సంస్థల విషయం రాష్ట్ర పరిధిలోనిదే అయినప్పటికీ, న్యాయపరమైన చిక్కులను అడ్డుపెట్టి సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నాలను అడ్డుకోవాలని జగన్ సూచించారు. ఈ సమస్య పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలసి కేంద్రానికి వ్యతిరేకంగా న్యాయపరంగానూ, చట్టాన్ని తెచ్చేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో చట్టం ద్వారా ఈ సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొంటూ, అన్ని పార్టీలు, సంఘాలు, విద్యార్థులు, ప్రజాస్వామికవాదులు, మేధావులు ఐక్యమై ఆరెస్సెస్-బీజేపీ మనువాదులకు వ్యతిరేకంగా గట్టి ప్రజాందోళనను చేపట్టాలని తెలిపారు. నేడు కొనసాగుతున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక పాలసీలు రద్దు చేయబడితేనే మౌలిక సమస్యలు పరిష్కారమవుతాయని జగన్ పేర్కొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆటో.. నలుగురికి తీవ్ర గాయాలు



ముళ్ల పొదలో పడిన సంతోష్

నర్సింహులపేట, (మహబూబాబాద్ క్రైం), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కూలీలతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి ద్విచక్రవాహనంను ఢీ కొన్న ఘటనలో ద్విచక్రవాహన దారునితో పాటు మరో ముగ్గురు కూలీలకు తీవ్రగాయాలైన సంఘటన నర్సింహులపేట మండలం కొమ్ములవంచలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని ముంగిమడుగు పకీరతండాకు చెందిన పలువురు మహిళా కూలీలు రోజువారి మాదిరిగానే దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామంలో కూలిపనులు ముగించుకొని తిరిగి ఆటోలో పకీరతండకు బయలు దేరారు. కొమ్ములవంచ గ్రామానికి చెందిన నీరుట్ల సంతోష్ దంతాపల్లి మండలంలో 108 వాహనం పైలట్‌గా పని చేస్తున్నాడు. ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై దంతాలపల్లికి డ్యూటీకి బయలు దేరాడు. కొమ్ములవంచ గ్రామంలోని దుబ్బతండ క్రాస్‌వద్ద అతని ద్విచక్రవాహనంను ఆటో వేగంగా ఢీకొనడంతో సంతోష్ ఎగిరి ముళ్లపొదలో పడినట్లు తెలిపారు. సంతోష్‌తో పాటు, ఆటోలో ఉన్న కూలీలు మేకల సత్తమ్మ, మిత్తిలి తారమ్మ, ఆవుదొడ్డి వినోద తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎస్సై మాలోతు సురేష్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

హోరాహోరీగా జాతీయ అథ్లెటిక్స్ పోటీలు

హనుమకొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఐదో జాతీయ ఓపెన్ అండర్ - 23 అథ్లెటిక్స్ పోటీలు హనుమకొండ జేఎన్ స్టేడియంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వరంగల్ ఎంపీ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పది వేల మీటర్ల పరుగు పందెంలో విజేతలైన ముగ్గురు క్రీడాకారిణులకు ఎంపీ కావ్య బంగారం, వెండి, కాంస్య పతకాలను ప్రదానం చేశారు. లతిక తల్వార్ (రాజస్థాన్) గోల్డ్, ఆర్తీ పావురా (మహారాష్ట్ర) సిల్వర్, ముస్రా గౌరీ (మధ్యప్రదేశ్) బ్రాంజ్ మెడల్ సాధించారు. పురుషుల్లో రిజ్వాన్ (ఇండియన్ యూనివర్సిటీ గోల్డ్, సచిన్ యాదవ్ (ఉత్తర్‌ప్రదేశ్) సిల్వర్, శివాజీ కసూర (కర్నాటక) బ్రాంజ్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయి ఓపెన్ అథ్లెటిక్ పోటీలకు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి విచ్చేసిన మహిళ, పురుష క్రీడాకారులతో జేఎన్ఎస్ స్టేడియం సందడిగా మారింది. వివిధ ఈవెంట్లలో అథ్లెట్లు పోటీ పడ్డ తీరు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నది. సింథటిక్ ట్రాక్‌పై రేస్‌వాక్‌లో అథ్లెట్లు బుల్లెట్లలా దూసుకుపోయారు.

ఉదయం నుంచే..

పోటీలు ఉదయం 6గంటల నుంచే ప్రారంభమయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి 937 మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు అకాడమీలు, నేవీ, ఆర్మీ తదితర సర్వీస్ రంగాలకు నుంచి సైతం అథ్లెట్లు పోటీ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 17 మంది అథ్లెట్లు పాలుపంచుకుంటున్నారు. రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు స్టాన్లీ జోన్, నేషనల్ చీఫ్ కోచ్ రాధాక్రిష్ణ, మరో 20 మంది ఇండియన్ టీమ్ కోచ్‌లు, ఒక విదేశీ కోచ్ ఈ పోటీలను పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ వరద రాజేశ్వర్ రావు, కార్యదర్శి సారంగపాణి, డీవైఎస్‌వో ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అథ్లెటిక్స్ పోటీల విజయవంతానికి 135 మంది టెక్నికల్ అఫీషియల్స్, కోచ్‌లు సహకారం అందిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే పోటీలు ఉదయం 6 గంటల నుంచి 10.30 గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30గంటట వరకు ఒక సెషన్ చొప్పున జరుగుతాయి. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఫ్ఐ) నిబంధనల ప్రకారం జరుగుతున్న ఈ పోటీలను తిలకించేందుకు స్టేడియం నలువైపులా ఎల్ఈడీ స్ర్కీన్లను ఏర్పాటు చేశారు.

తొలి రోజు విజేతలు

- మెన్స్ 10వేల మీటర్ల పరుగుపందెం: రిజ్వాన్ ప్రథమ స్థానం (ఇండియన్ యూనివర్సిటీ), సచిన్‌యాదవ్ ద్వితీయ స్థానం (ఉత్తరపదేశ్), శివాజి తృతీయ స్థానం (కర్ణాటక).
- ఉమెన్స్ 10వేల మీటర్ల పరుగు పందెం: లతికా తల్వార్ ప్రథమ (రాజస్థాన్), ఆర్తీపవర ద్వితీయ(మహారాష్ట్ర), బుష్రగౌరి తృతీయ స్థానం(మధ్యప్రదేశ్) విజేతలుగా నిలిచారు.
- ఉమెన్స్ షాట్‌పుట్: సిమ్రాన్‌జిత్‌కౌర్ ప్రథమ(డిల్లీ), జహల్ ద్వితీయ, (ఉత్తరప్రదేశ్), పూజకుమారి తృతీయ(ఎన్‌సీఓఈ పట్యాల).
- ఉమెన్స్ డిస్కస్‌త్రో: నికితకుమారి ప్రథమ (ఎన్‌సీఓఈ పట్యాల), కిరణ్ ద్వితీయ (రాజస్థాన్), అకిలరాజు తృతీయ (కేరళ).
- మెన్స్ హ్యామర్‌త్రో: దినేష్ ఎస్.ప్రథమ (తమిళనాడు), పవన్ ద్వితీయ (రాజస్థాన్), రాబిన్‌యాదవ్ తృతీయ (ఉత్తరప్రదేశ్).
- ఉమెన్స్ హైజంప్: సీమాకుమారి ప్రథమ (ఉత్తరప్రదేశ్), సారిక్ కుమావట్ ద్వితీయ (రాజస్థాన్), రింపాల్‌కౌర్ తృతీయ (పంజాబ్).
- ఉమెన్స్ లాంగ్ జంప్: ఎం.డి. ముబాసీం ప్రథమ (అంజూబాబీ), ఎంఎస్. సించన ద్వితీయ (కర్ణాటక), వీఎం. అభీరామి తృతీయ (కేరళ).
- మెన్స్ 100మీటర్ల పరుగు పందెం: అరుత్యం జయరామ్ ప్రథమ (ఒడిశా), కుమార్ ద్వితీయ (జార్ఖండ్), రాట్ మెల్గే తృతీయ (మహారాష్ట్ర).

జేఎన్‌ఎస్‌లో ఘనంగా ప్రారంభం

- ఆకట్టుకున్న తొలి రోజు ఈవెంట్లు
- పోటీల్లో పాల్గొంటున్న 900 మందికి పైగా క్రీడాకారులు
- సందడిగా మారిన జేఎన్ఎస్ స్టేడియం

ఈవెంట్లు

మొత్తం 21 ఈవెంట్లలో జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నారు. పోటీల తొలిరోజు అయిన గురువారం స్త్రీ, పురుషులకు 10వేల మీటర్ల పరుగు, 100, 400, 1500 మీటరు పరుగు, డిస్కస్ త్రో (2.000 కేజీ), డిస్కస్ త్రో (1000 కేజీ) 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్ (4.000కేజీ) లాంగ్ జంప్, హైజంప్, హామర్‌త్రో (7.260కేజీ), పోల్ వాల్ట్, షాట్ పుట్-7.260కేజీ (సెక్టార్-1), షాట్ పుట్ (సెక్టార్-2) ఈవెంట్లలో పోటీలు జరిగాయి. 300మందికిపైగా అథ్లెట్లు పోటీ పడ్డారు. కాగా, ఈ పోటీలు హనమకొండలో జరగడం ఇది రెండోసారి. జేఎన్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ నిర్మాణం జరిగిన తర్వాత మొదటిసారిగా ఈ పోటీలు జరుగుతున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.8కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సింథటిక్ ట్రాక్ జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడా పోటీల నిర్వహణకు అనువుగా ఉండడంతో ఇక్కడ నిర్వహించడానికి జాతీయ అథ్లెటిక్స్ ఫెడరేషన్ అనుమతిచ్చింది.

బస, వసతి లేక..

పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు బస, వసతి కల్పించకపోవడంతో వారు కొంత ఇబ్బంది పడ్డారు. పోటీల పర్యవేక్షణకు వచ్చిన టెక్నికల్ ఆఫీషియల్స్, కోచ్‌లకు మాత్రమే నిర్వాహకులు బస, భోజన వసతి కల్పించారు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్ఐ) నిబంధల ప్రకారం పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన వివిధ రాష్ట్రాలకు చెందిన అథ్లెటిక్స్‌కు మాత్రమే ఈ సౌకర్యం కల్పించలేదు. దీంతో వారంతా బయట హటళ్లు, లాడ్జీలలోనే చేస్తున్నారు. భోజనం కూడా బయటనే చేయాల్సివస్తోంది. దీనితో జేఎన్ఎస్ స్టేడియం చుట్టుపక్కల ఉన్న హోటళ్లు, లాడ్జీలు క్రీడాకారులతో నిండిపోయాయి.

జేఎన్ఎస్‌లోనే 20 కి.మీ. రేస్‌వాక్

రెండో రోజు పోటీల్లో భాగంగా శుక్రవారం స్త్రీ, పురుషులకు 20 కి.మీ. రేస్‌వాక్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఈవెంట్ జేఎన్ఎస్‌లోనే నిర్వహించాలని నిర్ణయించారు. అంతకుముందు ఈ లాంగ్ రేస్‌వాక్‌ను బయట నిర్వహించాలనుకున్నారు. ఇందుకు అనువైన రోడ్డు మార్గం కోసం అన్వేషించారు. అంతకు ముందు వరంగల్ నిట్‌లో నిర్వహించారు. కానీ అందులో ప్రస్తుతం రోడ్డు ఈఈవెంట్ నిర్వహణకు అనువుగా లేకపోవడతో బయట పలు ప్రాంతాలను పరిశీలించారు. భద్రకాళి బండ్, తదితర ప్రాంతాలను చూశారు. అవి కూడా అనువుగా లేకపోవడంతో చివరకు స్టేడియంలోనే నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు. ఉదయం 6 గంటలకు ఈ ఈవెంట్ ప్రారంభమవుతుంది.

నేడు (శుక్రవారం) జరిగే ఈవెంట్లు

1500 మీటర్ల పరుగు, 119 మీటర్ల హర్డిల్స్ (1.067 మీటర్లు), ట్రిపుల్ జంప్ (13.00 మీటర్లు), డిస్కస్ త్రో (2.000 కేజీ), 100 మీటర్ల (0.83 మీటర్లు), 200 మీటర్ల రేస్, జావెలిన్ త్రో, 200 మీటర్ల పరుగు, పోల్‌వాల్ట్, హై జంప్, షార్ట్‌పుట్ (4.000 కేజీ), 400 మీటర్ల పరుగు, 800 మీటర్ల పరుగు, 1500 మీటర్ల పరుగు, 5000 మీటర్ల పరుగు, హామ్మర్ త్రో, 400 మీటర్ల హర్డిల్స్ ఈవెంట్లలో ఈ పోటీలు జరుగుతాయి.



పది వేల మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్న అథ్లెట్లు





వంద మీటర్ల పరుగు పందెంలో క్రీడాకారిణులు





షాట్‌పుట్ విసురుతున్న అథ్లెట్లు







హై, లాంగ్ జంప్ చేస్తున్న అథ్లెట్లు

ఒలింపిక్స్‌లో పతకమే నా లక్ష్యం

10 వేల మీటర్ల రేస్‌వాక్ స్వర్ణ విజేత లతిక్ తల్వార్

హనుమకొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): 'ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం సాధించడ మే నా లక్ష్యం.. ఆ దిశగా నా పరుగు కొనసాగుతుంది..' అంటున్నారు లతిక్ తల్వార్. గురువారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ప్రారంభమైన ఐదో జాతీయ స్థాయి అండర్ -23 అథ్లెటిక్స్ పోటీల్లో మొదటి నిర్వహించిన 10,000 మీటర్ల రేస్‌వాక్‌లో లతిక్ స్వర్ణ పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడు తూ.. 10,000 మీటర్ల రేస్‌లో స్వర్ణ పత కం గెలుచుకోవడం ఇదే మొదటి సారి అన్నారు. ఇంతకుముందు 5000 మీటర్ల రేస్‌వాక్‌లో స్వర్ణం గెలుచుకున్నానని చెప్పారు. రాజస్థాన్ రాష్ట్రంలోని తల్వార్ ఆమె స్వగ్రామం. వీరిది వ్యవసాయ కుటుం బం. క్రీడల పట్ల మక్కువ ఎక్కువ. పాఠశాలలో నిర్వహించే పరుగు పందాల్లో లతిక్ ఎప్పుడూ విజేతే. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంతో అథ్లెటిక్‌గా అంచెలంచెలుగా రాణిస్తున్నారు. ఒలింపిక్స్‌లో భారత దేశం తరుపున పాల్గొని స్వర్ణం గెలుచుకోవం తన అంతిమ లక్ష్యమని, ఆ దిశగా మరింత శ్రమిస్తానని అన్నారు.



లతిక్ తల్వార్

రెండు కొత్త రికార్డులు

100 మీటర్ల రేస్, డిస్కస్ త్రోలో సాక్షి, నిఖిత్ కుమారి ప్రతిభ

హనుమకొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఐదో జాతీయ అథ్లెటిక్స్ ఓపెన్ అండర్ -23 పోటీల్లో అథ్లెట్లు హోరాహోరీగా తలపడుతున్నారు. కొత్త రికార్డులను సృష్టిస్తున్నారు. గురువారం తొలి రోజు జరిగిన 100 మీటర్స్, డిస్కస్‌త్రో ఈవెంట్లలో రెండు కొత్త రికార్డులు నమోదయ్యాయి.

100 మీటర్ల రేస్‌లో 2022లో జరిగిన నేషనల్స్‌లో ధనశ్రీ (బిలాస్‌పూర్) మీట్ రికార్డు 11.63 సెకండ్లు కాగా, గురువారం జరిగిన సెమిఫైనల్స్‌లో ఈవెంట్‌లో సాక్షి (రిలయన్స్) 11.62 సెకండ్లలో (ఒక సెకండ్ తేడాతో) పూర్తి చేసి కొత్త రికార్డు నెలకొల్పారు.

డిస్కస్‌త్రోలో 2024లో సన్యాయాదవ్ (హరియాణా) మీట్ రికార్డు 50.59 మీటర్స్ కాగా, గురువారం జేఎన్ఎస్‌లో జరిగిన నేషనల్స్‌లో పంజాబ్ ఎన్‌సీవోఈకి చెందిన నిఖిత్‌కుమారి 50.73 మీటర్లు (0.14 మీటర్లు ఎక్కువ దూరం) విసిరి పాత రికార్డునే బ్రేక్ చేసింది.

హైదరాబాద్‌లో ఒలింపిక్స్

- అదే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం
- గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి
- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- అట్టహాసంగా జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ వేదికగా ఒలింపిక్స్ క్రీడా పోటీలు నిర్వహించడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ పర్యవేక్షణలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో 5వ జాతీయస్థాయి ఓపెన్ అండర్-23 మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎంపీ కావ్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విజన్ కలిగిన సీఎం రేవంత్‌రెడ్డికి క్రీడల పట్ల ఉన్న ఆసక్తితో రాష్ట్రంలో ఖేలో ఇండియా ద్వారా రానున్న మూడు, నాలుగు ఏళ్లలో హైదరాబాద్‌లో ఒలంపిక్స్ క్రీడా పోటీలు నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించబోతున్నారన్నారు. సీఎం ఆదేశాలతో రాష్ట్రానికి చెందిన ఎంపీలు ఒలింపిక్స్ ప్రతినిధి పీటీ ఉషను కలిసి ఒలింపిక్స్ క్రీడా పోటీల నిర్వహణపై చర్చించామన్నారు. హైదరాబాద్ తర్వాత అభివృద్ధిలో ద్వితీయ స్థానంలో నిలుస్తున్న హనుమకొండలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ పాఠశాల ఏర్పాటుకు కసరత్తు పూర్తికావచ్చిందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని సూచించారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. హనుమకొండ నగరంలో జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. దేశం నలు మూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తరుపు, అథ్లెటిక్స్ అసోసియేషన్ తరుపున ఏర్పాట్లను చేసామన్నారు. మేయర్ సుధారాణి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. జేఎన్ఎస్ అభివృద్ధి కోసం జీడబ్ల్యూఎంసీ నుంచి సుమారు రూ.2కోట్ల మేర నిధులు మంజూరు చేసామన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ.. జాతీయస్థాయి అండర్-23 మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ పోటీల్లో దేశంలోని నలుమూలల, రెండు తెలుగు రాష్ట్రాలతో సహా 937 మంది అథ్లెట్లు, 135 మంది టెక్నికల్ అఫిషియల్స్, కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారన్నారు. మూడు రోజుల పాటు క్రీడా పోటీలు పండుగ వాతవరణంలో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహిస్తామన్నారు. 10వేల మీటర్ల పరుగుపందెం, డిస్కస్‌త్రో, 100 మీటర్ల పరుగుపందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్, హైజంప్, 400 మీటర్ల పరుగుపందెం, హ్యామర్‌త్రో, పోల్‌వాల్ట్, 1500 మీటర్ల పరుగుపందెంలో తొలిరోజు క్రీడా పోటీలు నిర్వహించామన్నారు.

ఈ సందర్భంగా తొలి రోజు నిర్వహించిన 10వేల మీటర్ల పరుగు పందెంలో విజయం సాధించిన అథ్లెట్లకు అతిథుల చేతుల మీదుగా మెడల్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ ఎర్రబెల్లి వరద రాజేశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు స్టాన్లీజోన్, హనుమకొండ డీవైఎస్‌వో అశోక్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, సీఐ పుల్యాల కిషన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యులు పగడాల వెంకటేశ్వర్‌రెడ్డి, పి.రమేష్‌రెడ్డి, రమణ, ఊర యుగేందర్‌రెడ్డి, రామప్ప పోలీస్ అకాడమీ చైర్మన్ ఐలి చంద్రమోహన్‌గౌడ్, డీఎస్‌ఏ కోచ్ శ్రీమాన్, వివిధ జిల్లాలకు చెందిన అసోసియేషన్ సభ్యులు, మేనేజర్లు, టెక్నికల్ అఫీషియల్స్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ కావ్య

రచ్చ రచ్చ...

(3వ పేజీ తరువాయి)

నాయిని రాజేందర్‌రెడ్డితో విభేదాలు, పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డితో విభేదాలతో గత ఏడాది దసరా మరుసటి రోజు గీసుగొండ పోలీస్‌స్టేషన్ ఎదుట మంత్రి సురేఖ ధర్నా, తదితర సంఘటనలు వివాదాస్పదంగా మారాయి.

మంత్రి పొంగులేటితో విభేదాలు

ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో మేడారం టెండర్ల విషయంలో తలెత్తిన విభేదాలు పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మేడారం గద్దెల పునరుద్ధరణ, ప్రాకారం విస్తరణ పనుల కోసం ప్రభుత్వం రూ.101కోట్ల నిధులు కేటాయించింది. ఈ పనులను దేవాదాయశాఖకు కేటాయించారు. అయితే తన శాఖ నిధులతో చేపట్టే పనుల్లో మంత్రి పొంగులేటి పెత్తనం ఏమిటని, తనకు తెలియకుండా ఆయన సొంత కంపెనీలకు టెండర్లు ఇప్పించుకుంటున్నారని సురేఖ ఆగ్రహంతో సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. మరుసటి రోజు సోమవారం మేడారంలో మంత్రి సీతక్కతో కలిసి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జాతరపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సురేఖకు ఆహ్వానం లేకపోవటంతో దూరంగా ఉన్నారు. దేవాదాయశాఖ మంత్రికి తెలియకుండా జాతరపై సమీక్ష నిర్వహించటంపై విమర్శలు వెల్లువెత్తాయి.

ఈ వివాదం సోషల్ మీడియాలో వైరల్ కావటంతో పాటు అధిష్ఠానం వరకు వెళ్లింది. ఈ క్రమంలోనే బుధవారం మధ్యాహ్నం 2గంటలకు సీఎం వరంగల్ పర్యటనకు వచ్చారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ దశదిన కర్మలో సీఎం పాల్గొన్నారు. దొంతితో కొండా దంపతులకు రెండు దశాబ్దాలకు పైగా రాజకీయ వైరం ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాకు వచ్చినప్పుడు ప్రొటోకాల్ ప్రకారం హెలిప్యాడ్ వద్ద మంత్రి సురేఖ స్వాగతం పలికి ఉండాల్సిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సురేఖ సీఎం పర్యటనకు దూరంగా ఉండటంతో రాజకీయంగా మరింత దుమారం రేగుతోంది.

వివాదం సద్దుమణిగేనా..?

మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ ఉమ్మడి వరంగల్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. రేవంత్‌రెడ్డి తమకు మరో వైఎస్‌ఆర్ వంటి వారని, రేవంత్‌రెడ్డిని సీఎం చేసేందుకు తాను, సురేఖ కష్టపడ్డామని పేర్కొన్నారు. మరోవైపు మంత్రి సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు చర్చించారు. మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో సురేఖతో మాట్లాడి.. ఎలాంటి మీడియా సమావేశాలు పెట్టవద్దని సూచించారని సమాచారం. మొత్తానికి అధిష్ఠానం కూడా సురేఖతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటితో చర్చించినట్లుగా ప్రచారం జరుగుతోంది. 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న నేపథ్యంలో బీసీ మహిళ మంత్రితో వివాదం కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని అధిష్ఠానం భావిస్తున్నట్లుగా తెలిసింది.

అన్నావదినలపై కత్తితో దాడి

- తీవ్రగాయాలతో వదిన మృతి, అన్నకు గాయాలు
- స్థల వివాదంలో ఘర్షణ
- నల్లబెల్లి మండలం కొండాపురంలో ఘటన

నల్లబెల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థలం విషయంలో చెలరేగిన గొడవ కత్తిపోట్లకు దారి తీసింది. ఇంటి స్థలాన్ని పంచమని తల్లితో గొడవ పడ్డ వ్యక్తిని తమ్ముడు కత్తితో దాడిచేశాడు. అడ్డువచ్చిన వదినను కూడా పొడవడంతో ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. అన్న తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల, స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన మేరుగుత్తి సమ్మక్క - మల్లయ్య దంపతులకు ఇద్దరు కుమారులు రమేష్, సురేష్ ఉన్నారు. యేడాది కిందట పెద్ద కుమారుడు రమేష్‌కు గీసుగొండ మండలం మచ్చాపురానికి చెందిన స్వరూప(35)తో వివాహమైంది. చిన్నకుమారుడు సురేష్‌కు వివాహం కాలేదు. అయితే ఇంతకుముందే పెద్ద కుమారుడు రమేష్‌కు వివాహం కాగా భార్య చనిపోయింది. ఆయనకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అలాగే స్వరూపకు కూడా ఇదివరకే వివాహం కాగా, ఇద్ద రు కుమారులు ఉన్నా రు. వీరిద్దరు తల్లిదండ్రుల ఇంటి పక్కనే రేకుల షెడ్డులో నివసిస్తున్నారు. కాగా, రమేష్ - స్వరూప దంపతులు.. వారి సమీప బంధువు చనిపోవడంతో అంత్యక్రియలకు వెళ్లి బుధవారం రాత్రి ఇంటికి చేరుకున్నారు. ఇదే క్రమంలో తల్లి సమ్మక్క ఇంటి వద్దే ఎదురుగా కనబడడంతో రమేష్ వాగ్వాదానికి దిగాడు. ఇంటి స్థలాన్ని ఇంకా ఎప్పుడు పంచుతావని ఘర్షణకు దిగాడు. అదే సమయంలోనే రమేష్ తమ్ముడు సురేష్ ఇంటికి వచ్చాడు. గొడవ పెద్దగా కావడంతో తీవ్రమైన కోపంతో తాను ఇదివరకే ఇచ్చిన రూ.10వేలు ఇవ్వకుండా, పైగా ఇంటి స్థలాన్ని పంచమని గొడవ చేస్తావా..? అంటూ కోప్పడ్డాడు. ఆపై పక్కనే ఉన్న పందులను కోసే కత్తితో అన్న సురేష్ వీపుపై, పొట్టలో రమేష్ పొడిచాడు. ఇది గమనించిన స్వరూప అడ్డుకునేందుకు రాగా, ఆమెను కూడా ఛాతి భాగంలో కత్తితో పొడిచాడు. తీవ్ర గాయాల పాలైన దంపతులను వెంటనే కుటుంబసభ్యులు, స్థానికులు 108లో నర్సంపేటలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే స్వరూప చికిత్స పొందుతూ రాత్రే మృతి చెందగా, రమేష్ ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతురాలి కుమారుడు శివకుమార్ ఫిర్యాదు మేరకు మేరుగుత్తి సురేష్‌పై కేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై గోవర్ధన్ వెల్లడించారు.



స్వరూప (ఫైల్)



ఎంజీఎంలో చికిత్స పొందుతున్న రమేష్

ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్, వ్యాస రచన పోటీలు : సీపీ

వరంగల్ క్రైం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఔత్సాహిక ఫొటోగ్రాఫర్‌లకు ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్, విద్యార్థులకు వ్యాసరచనలో పోటీలు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. ఫోటోగ్రఫీ పోటీల్లో భాగంగా పోలీసుల త్యాగం తెలిసేలా, వారి ప్రతిభను గుర్తించే ఇటీవల తీసిన 3 ఫొటోలు, షార్ట్ ఫిల్మ్‌లో భాగంగా 3 నిమిషాలు వీడియోను ఈ నెల 25వ తేదీలోపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పీఆర్‌వోకు అందజేయాలన్నారు. అదేవిధంగా వ్యాసరచనలో పోటీల్లో పాల్గొనేందుకు 6వ తరగతి నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులు అర్హులని, 'డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర', విద్యార్థులు డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండాలి' అనే అంశంపై 500 పదాలకు మించకుండా వ్యాసం రాసి ఆన్‌లైన్‌లో వ్యాసం ఫొటో కానీ, పీడీఎఫ్ ఫార్మాట్‌లోనైనా పంపించాలన్నారు. మిగతా వివరాలకు 87126 85050 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

బిల్లు చెల్లింపులో వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం

- జనగామ డీఏవో కార్యాలయ సామగ్రి జప్తుకు కోర్టు ఆదేశం

జనగామ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఏళ్లుగా బిల్లులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వ్యవసాయ శాఖ కార్యాలయ ఫర్నిచర్ జప్తుకు కోర్టు ఆదేశించింది. జనగామకు చెందిన దీప్తి ఇంజనీరింగ్, వెల్డింగ్ వర్క్స్ యజమాని కత్తుల రాజిరెడ్డి ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించిన రాయితీ పనిముట్ల తయారీ కాంట్రాక్టును దక్కిం చుకున్నాడు. 2014-15 ఏడాది నుంచి కల్టివేటర్లు, ప్లవ్‌లు, రొటోవేటర్లు, ఇతర పనిముట్ల తయారీ చేసి జిల్లా వ్యవసాయ శాఖకు అందిస్తున్నాడు. దీనికి సంబంధించి వ్యవసాయ శాఖతో ఒప్పం దం జరిగింది. కాగా, పనిముట్ల తయారీకి గాను 2016-17 ఏడాదికి సంబంధించిన బిల్లు రూ.5.25 లక్షలు వ్యవసాయ శాఖ చెల్లించాల్సి ఉంది. అప్పట్లో కేంద్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల శాఖ పరిధిలోని 'సమాధాన్' ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పటి ఉమ్మడి జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు స్పందించి వ్యవసాయ అధికారులతో మాట్లాడి బిల్లుల చెల్లింపునకు హామీ ఇచ్చారు. అయినా వ్యవసాయ శాఖ బిల్లులు ఇవ్వలేదు. దీంతో రాజిరెడ్డి జనగామ కోర్టును ఆశ్రయించారు. దీంతో స్పందిం చిన కోర్టు బిల్లు రూ. 5.25 లక్షలు, మూడింతల వడ్డీ రూ.13,19,428 కలిపి మొత్తంగా రూ. 18,44,928 ఇవ్వాలని ఆగస్టు 5న జిల్లా వ్యవసా య శాఖ అధికారులను ఆదేశించింది. అయినా బిల్లు ఇవ్వకపోవడంతో జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలోని సామగ్రిని జప్తు చేసుకునేలా అటాచ్‌మెంట్ వారెంట్‌ను జారీ చేసింది. కాగా, కోర్టు అటాచ్‌మెంట్ వారెంట్‌తో, కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్ పూల్‌చంద్‌తో కలిసి సామగ్రిని జప్తు చేసుకునేందుకు బాధితుడు రాజిరెడ్డి కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయానికి గురువారం వచ్చారు. కాగా, జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోని, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ బాధితుడితో మాట్లాడారు. మూడు నెలల్లో బిల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడంతో బాధితుడు కత్తుల రాజిరెడ్డి అంగీకరించారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోనిని వివరణ కోరగా.. తాను జిల్లాకు కొత్త కావడంతో పెండింగ్ బిల్లు విషయం తన దృష్టిలో లేదని చెప్పారు. బిల్లు చెల్లింపునకు మూడు నెలల గడువు కోరామని తెలిపారు.



నేరడ కస్తూర్బా విద్యాలయాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

కస్తూర్బా విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

కురవి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : నేరడలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ గురువారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలోని కిచెన్‌షెడ్, డైనింగ్‌హాల్, మరుగుదొడ్లు, స్టడీరూం, స్టోర్ రూం, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ విద్యార్థినులతో మాట్లాడి విద్యాసామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు డైట్ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం పిల్లల యొక్క హెల్త్ ప్రొఫైల్‌ను మెయింటెన్స్ చేస్తూ వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వసతి గృహాల పరిసరాలు, మరుగుదొడ్లు క్రమం తప్పకుండా శానిటేషన్ నిర్వహించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో సరస్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీ ఎన్నికలో నూతన ఒరవడికి శ్రీకారం

ఏఐసీసీ పరిశీలకుడు దేబాశిష్‌పట్నాయక్



బయ్యారంలో మాట్లాడుతున్న దేబాశిష్‌పట్నాయక్

బయ్యారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంతో డీసీసీ ఎన్నికల్లో ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు ఏఐసీసీ పరిశీలకుడు దేబాశిష్‌పట్నాయక్ పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షుడి ఎన్నికలో భాగంగా బయ్యారంలో గురువారం బయ్యారం, గార్ల మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, గ్రామ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. డీసీసీ అధ్యక్ష పదవికి పోటీపడే ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలో సీనియారిటీ, అనుబంధ సంఘాలతో సమన్వయం, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే వారిని, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని డీసీసీ ఎన్నిక పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. మునుపెన్నడు లేని రీతిలో డీసీసీ ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా జరగాలనే ఉద్దేశంతో కేంద్ర కమిటీ పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా.. అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు.

అనంతరం నాయకులు, ముఖ్య కార్యకర్తల నుంచి డీసీసీ ఎన్నిక అభిప్రాయ సేకరణ చేపట్టారు. పీసీసీ అబ్జర్వర్ ఎండీ అవేజ్, కోఆర్డినేటర్ నాగులూరి అరుణ్‌కుమార్‌గౌడ్‌తో పాటు డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, నాయకులు మధుకర్‌రెడ్డి, రామారావు, ప్రవీణ్‌నాయక్ పాల్గొన్నారు.

పట్టాలపై జారిపడి వృద్ధుడు మృతి

డోర్నకల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : డోర్నకల్ రైల్వేస్టేషన్‌లోని 1వ నెంబర్ ప్లాట్‌ఫాంపై నిద్రిస్తున్న వ్యక్తి ప్రమాదవశాత్తు పట్టాలపై జారిపడి మృతి చెందినట్లు డోర్నకల్ జీఆర్పీ ఎస్సై సురేష్ గురువారం తెలిపారు. సురేష్ తెలిపిన వివరాల ప్రకారం. 1వ నెంబర్ ప్లాట్‌ఫాంపై నుంచి ట్రాక్ మీద ఓ వ్యక్తి పడిఉండడం గమనించిన కొంతమంది జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న జీఆర్పీ సిబ్బంది వ్యక్తిని పరిశీలించగా ఊపిరి ఉండడంతో అతన్ని వెంటనే 108 ద్వారా మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అతన్ని పరీక్షించిన వైద్యులు అప్పటికే సదరు వృద్ధుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి వయస్సు 65 సంవత్సరాలు ఉంటుందని, ఎరుపురంగు టీషర్టు, నీలంరంగు లుంగీ ధరించి ఉన్న జీఆర్పీ ఎస్సై తెలిపారు.

'ఇనుగుర్తి గ్రామ విద్యాభివృద్ధి కమిటీ' ఏర్పాటు



ఇనుగుర్తి జడ్పీహైస్కూల్లో సమావేశమైన గ్రామస్థులు, తల్లిదండ్రులు

ఇనుగుర్తి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఇనుగుర్తి జడ్పీహైస్కూల్లో గురువారం గ్రామ విద్యాభివృద్ధి కమిటీని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. హైస్కూల్లో గ్రామస్థులు, తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కమిటీ అధ్యక్షుడిగా దార్ల రాంమూర్తి, ప్రధాన కార్యదర్శిగా హెచ్‌ఎం రూపారాణి, గౌరవ సలహాదారులుగా వద్దిరాజు దేవేందర్, గంజి శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, కళావతి, కోకన్వీనర్లుగా పీఎస్ హెచ్‌ఎం బి.వీరన్న, గంజి రాజేందర్‌రెడ్డిను ఎన్నుకున్నారు.

బ్యాంకు ఖాతాలో వేతనాలు జమ చేయాలి

● **సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వీవోఏ) లకు కనీస వేతనాలు అమలు చేస్తూ వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథ భవనంలో తెలంగాణ ఐకేపీవీవోఏల ఉద్యోగుల సంఘం జిల్లా మహాసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంట ఉపేందర్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పొదుపు రుణాలు ఇప్పించడంలో తిరిగి చెల్లించడంలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న వీవోఏల సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదని విమర్శించారు. ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, రూ.20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం 17 మందితో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా నీలం కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా చింతా మౌనిక, కోశాధికారిగా గుగులోతు హన్మంతు ఎన్నికయ్యారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, వెలిశాల సుధాకర్, శోభారాణి, రమ, చంద్రకళ, లలిత, అనిత, పవన్, ఇందిర, అశోక్ పాల్గొన్నారు.

18న బంద్‌ను విజయవంతం చేయండి

కేసముద్రం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రాష్ట్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించే రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయాలని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న కోరారు. ఉప్పరపల్లిలో గురువారం బంద్ అంశంపై నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పోరాటానికి తమ పార్టీ మద్దతు ఇస్తోందని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో పలుస సంపత్, కంకల శ్రీనివాస్, అంకిరెడ్డి వీరన్న, తండ శ్రీనివాస్, రాంబాబు, రహీం, సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బయ్యారంలో సీఎంఆర్ బియ్యం లారీ బోల్తా

బయ్యారం, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి) : మిల్లు నుంచి ఎఫ్‌సీఐ గోదాంకు సీఎంఆర్ బియ్యం లోడుతో బయలు దేరిన ఓ లారీ గురువారం నామాలపాడు సమీప జిన్నెల వాగు వద్ద ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా కొట్టింది. పోలీస్, సివిల్ సప్లయ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. గంగారం మండలం కామారంలోని యాకూబ్ ఆలీ రైస్‌మిల్లు నుంచి మహబూబాబాద్ మండలం అనంతారం ఎఫ్‌సీఐ గోడంకు సీఎంఆర్ బియ్యంతో ఏపీ 24 టీసీ 2259 లారీ బయలు దేరింది. ఈ క్రమంలోనే నామాలపాడు సమీప జిన్నెల వాగు వద్ద అదుపుతప్పి పల్టీ కొట్టింది. పల్టీ కొట్టిన సీఎంఆర్ బియ్యం లారీని జిల్లా సివిల్ సప్లయాస్ అధికారి ప్రేమ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, బయ్యారం ఎస్సై తిరుపతి సందర్శించారు.పంచనామా నిర్వహించిన అనంతరం బియ్యంను వేరే వాహనాల్లో అనంతారం ఎఫ్‌సీఐ గోడంకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. కాగా, గేర్, స్టీరింగ్ రాడ్‌లో ఉత్పన్నమైన సమస్యతో లారీ పల్టీ కొట్టినట్లు తెలుస్తుంది.



డోర్నకల్ బైపాస్ క్యాబిన్ వద్ద జరుగుతున్న నాన్‌ఇంటర్‌లాకింగ్ పనులు పరిశీలిస్తున్న ఏడీఆర్‌ఎం సంజీవరావు, అధికారులు

నాన్ ఇంటర్ లాకింగ్ పనులను పరిశీలించిన రైల్వే ఉన్నతాధికారులు

డోర్నకల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : డోర్నకల్-పాపటపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య ఉన్న డోర్నకల్ బైపాస్‌లైన్ వద్ద జరుగుతున్న నాన్ ఇంటర్‌లాకింగ్ పనులను గురువారం సికింద్రాబాద్ ఏడీఆర్‌ఎం సంజీవరావు రైల్వే ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే ట్రాలీపై వెళ్తూ డోర్నకల్-పాపటపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య ఉన్న రైల్వేట్రాక్‌ను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన వెంట డీఈఎన్ దినకర్‌ప్రణీత్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌కుమార్ ఉన్నారు.

వీధిలైట్లు లేక ప్రజల ఇబ్బందులు

కేసముద్రం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం మునిసిపాలిటీ పరిధి వీధులు, ప్రధాన రహదారుల వెంట వీధిలైట్లు నెలల తరబడి వెలగడంలేదని, వాటిని వెంటనే మార్చాలని కోరుతూ ఎంసీపీఐ మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి ఆధ్వర్యంలో గురువారం మునిసిపాలిటీ వార్డు ఆఫీసర్ అన్సారీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మొగిలి మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలోని ఐదు పూర్వ గ్రామపంచాయతీల్లో వీధిలైట్లు కాలిపోతే నెలల తరబడి మార్చడంలేదని, బడ్జెట్ లేదని చెబుతున్నారని తెలిపారు. వెంటనే వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా కమిటీ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, ఆంగోత్ చిట్టి, వాంకుడోతు రాజమ్మ, బి.సూర్య ఉన్నారు.

దుకాణదారులు జాగ్రత్తలు పాటించాలి

డోర్నకల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డోర్నకల్ అగ్నిమాపక శాఖ అధికారి వీరేష్ గురువారం అన్నారు. బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంతంలో 200 లీటర్ల నీరు సామర్థ్యం ఉన్న డ్రమ్ములను ఏర్పాటు చేసుకోవాలని, దుకాణాలు బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ఐరన్‌సెంట్రింగ్‌తో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, దుకాణం, దుకాణం మధ్య మూడు మీటర్ల దూరం ఉండాలని, దుకాణాల్లో వాడే విద్యుత్ పరికరాలు నాణ్యమైనవిగా ఉండాలన్నారు. మంటలు ఆర్పే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దుకాణాల వద్ద పొగ తాగడంలాంటి నిషేధిత బోర్డులు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

డీసీసీ అధ్యక్ష పదవికి శ్రీరాంయాదవ్ దరఖాస్తు

గార్ల అక్టోబరు 16 (ఆధ్రజ్యోతి) : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి టీపీసీసీ సభ్యులు గార్ల మండలవాసి ఎడ్ల శ్రీరాంయాదవ్ గురువారం ఏఐసీసీ పరిశీలకుడు దేబాశిష్ పట్నాయక్‌కు గురువారం దరఖాస్తు సమర్పించారు. గార్ల నుంచి పార్టీ బలోపేతం కోసం హైదరాబాద్‌లో ఉంటూ గత 28 ఏళ్ల పాటుగా ఎన్‌ఎస్‌యూఐలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రస్తుతం టీపీసీసీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. బీసీ యాదవవర్గానికి చెందిన శ్రీరాంయాదవ్ కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేశాడు. గతంతో డీసీసీకి దరఖాస్తున్న చేసుకున్న శ్రీరాంయాదవ్ మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా పోటి నుంచి తప్పుకోవడం జరిగింది.

పోడు భూములకు పట్టాలివ్వాలి

బయ్యారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పోడు భూములకు పట్టాలివ్వడంతో పాటు ఫారెస్టు భూములపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బయ్యారంలో గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టి తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపీడీఆర్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల లక్ష్మణాచారి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు పథకాలను తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరుతో పేదలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రవి, రామచంద్రయ్య, బాలక్రిష్ణ, రాజేష్, కృష్ణ, భద్రమ్మ, స్వరూప, రమేష్, వెంటమ్మ, రాధ పాల్గొన్నారు.

కురవిలో శతాధిక వృద్ధురాలి మృతి

● **బుచ్చమ్మ మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించిన కుటుంబసభ్యులు**

కురవి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు పెండెం బుచ్చమ్మ (105) బుధవారం సాయంత్రం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని మేనల్లుడు, గుంటి సురేష్ గురువారం మహబూబాబాద్ మెడికల్ కళాశాలకు అందించారు. మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వీరన్న, జోన్ చైర్మన్ మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మృతదేహాన్ని కాల్చడం, పూడ్చివేయడం వల్ల ఉపయోగం ఉండదని, చనిపోయిన తర్వాత కూడా శరీరం భావి వైద్యుల పరీక్షలకు ఉపయోగపడుతుందని, ప్రతీ ఒక్కరు ఆలోచించి శరీర, అవయవదానంకు ముందుకు రావాలని కోరారు. బుచ్చమ్మ మృతి చెందడానికి కొద్ది నెలల ముందే శరీర దానంపై ఆంగీకారపత్రం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, అవయవదాతల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరికిపండ్ల అశోక్, బాలగాని నవీన్, సంగెం భరత్, బెడద వీరన్న, దైద భద్రయ్య, బాదె నాగయ్య పాల్గొన్నారు.



శతాధిక వృద్ధురాలు బుచ్చమ్మ మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగిస్తున్న కుటుంబసభ్యులు

బీసీ సంఘాల బంద్‌లో పాల్గొనాలి

తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు

కొత్తగూడ, అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి) : 42 శాతం రిజర్వేషన్ సాధనకోసం ఈనెల 18న బీసీ సంఘాలు చేపట్టిన బంద్‌కు తుడుందెబ్బ మద్దతు ఇస్తుందని జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు పేర్కొన్నారు. కొత్తగూడలో గురువారం నిర్వహించిన సమావేశంలో నర్సింగరావు మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ను నిలిపివేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని ఖండించారు. 18న బీసీ సంఘాలు చేపట్టిన బంద్‌కు మద్దతిస్తూ తుడుందెబ్బ నాయకులు క్రియాశీలకంగా బంద్‌లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పుల్సం మునేష్, తాటి జనార్ధన్, కల్తీ సతీష్, పెనుక విజయ్, మల్లెల రాజేష్, ఈక సాయి పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ



ఆశ్రమ పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఏటీడీవో భాస్కర్‌రావు

బయ్యారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏటీడీవో భాస్కర్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పాఠశాల్లోని కిచెన్ షెడ్, స్టోర్‌రూమ్, టాయిలెట్స్, డార్మెటరీతో పాటు భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. హెచ్‌ఎం శోభన్‌బాబు, వార్డెన్ లాలయ్య ఉన్నారు.

విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలి

కొత్తగూడ, అక్టోబర్16 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు, చదువుతో పాటు క్రీడల్లో, యువకులు చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడల్లో రాణించాలని ఎస్సై రాజ్‌కుమార్ సూచించారు. కొత్తగూడలోని గిరిజన సంక్షేమ శాఖ స్పోర్ట్స్ పాఠశాల విద్యార్థులకు, బత్తులపల్లి గ్రామంలోని యువకులకు ఎస్సై గురువారం వాలీబాల్, క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడల్లో ఉన్నత స్థాయిలో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ పెనుక ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఇర్ప దేవేందర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు కిట్‌ను అందజేస్తున్న ఎస్సై రాజ్‌కుమార్

మద్యం దరఖాస్తుల దాఖలుకు రెండు రోజులే గడువు

నెహ్రూసెంటర్ 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 61 మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకునేందుకు ఇంకా రెండురోజులు మాత్రమే గడువు ఉందని మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి పేర్కొన్నారు. మద్యం షాపులకు టెండర్లు దక్కించుకునే ఆశావహులు ఈ రెండురోజుల్లోపే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. గురువారం రోజున జిల్లా వ్యాప్తంగా 185 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. మహబూబాబాద్ స్టేషన్ పరిధిలో 76 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు మొత్తం 163 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. తొర్రూరు స్టేషన్ పరిధిలో 84 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 149 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. గూడూరు స్టేషన్ పరిధిలో 25 దరఖాస్తులు నమోదు కాగా, ఇప్పటి వరకు 41 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 353 దరఖాస్తులు వచ్చాయన్నారు. నేడే, రేపు రెండ్రోజులే గడువు ఉండడంతో దరఖాస్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని సీఐ వివరించారు.

జోనల్ స్థాయి క్రీడా పోటీలు

తొర్రూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు 17, 18 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో బుచ్చయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చెర్లపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ, కోకో, వాలీబాల్ జోనల్ స్థాయి ఎంపికలు జరుగుతాయని తెలిపారు. ఈ క్రీడలకు నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి హాజరవుతారన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

● **జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రఫీ**



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మహ్మద్ అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యమే మహా భాగ్యమని, అందుకు సీపీఆర్ పద్ధతి ముఖ్యమైన ప్రక్రియ అని.. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్లాడుతున్నటువంటి వ్యక్తికి పునర్జన్మనిచ్చే విధానమే సీపీఆర్ అని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో గురువారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సౌజన్యంతో న్యాయశాఖ ఉద్యోగులకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఆర్ పద్ధతిలో ఆగిపోయిన, లయ తప్పిన గుండెను తిరిగి పని చేయించేందుకు అవలంబిస్తున్న ఈ విధానం అద్భుతమైనదని, దీంతో అనేక మందికి ఆగిపోయిన గుండెను గాడిలో పెట్టిప్రాణం పోశారని చెప్పారు. సీనియర్ సివిల్ జడ్జీ శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కృష్ణతేజ్, ఏవో క్రాంతికుమార్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● **మానుకోట టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి**



ప్రతిభావంతులకు మెమెంటోను అందజేస్తున్న టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ క్రైం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మానుకోట టౌన్ సీఐ జి.మహేందర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టౌన్ సీఐ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఎక్కువగా విద్యార్థులు, గృహిణులు, వ్యాపారస్థులు, ఉద్యోగస్తులు, సైబర్ నేరస్థుల చేతిలో ఆర్థికంగా నష్ట పోతున్నారని తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విట్టర్ లాంటి ఆన్‌లైన్ గేమ్స్, నకిలీ యాప్‌ల వాడకంతో ఆన్‌లైన్ మోసాలకు గురవుతున్నట్లు చెప్పారు. సైబర్ నేరం జరిగినట్లు గుర్తిస్తే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు ఆన్‌లైన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ప్రతిభావంతులకు మెమెంటోలను అందజేశారు. ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు

● **జిల్లా కార్యదర్శి బి.విజయసారథి**

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అక్టోబరు 18న బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం షెడ్యూల్ 9లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బీజేపీ నేతలు కేంద్రంపై ఒత్తిడి పెంచకుండా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీలో ఉద్యమం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో సీపీఐ శ్రేణులు బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్..

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈనెల 18న బీసీ కుల సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మాస్‌లైన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఆమోదిస్తూ చేయాల్సిన చట్టబద్ధత కార్యక్రమాలను ఉద్దేశ పూర్వకంగా నిలిపి వేశారని చెప్పారు. రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పూనెం ప్రభాకర్, జగ్గన్న, ఆవుల కట్టయ్య, బిక్షం, ఎల్లయ్య, నందిశ్వేర్ పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా

పాలకుర్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సీపీఐ (ఎం-ఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రిజర్వేషన్లకు పార్టీ సంపూర్ణ మద్దతు తెలియ చేస్తోందన్నారు. బీసీల రిజర్వేషన్ల పాలకవర్గ పార్టీలకు చిత్తశుద్ధి లేదన్నారు. 18న జరిగే బీసీ బంధకు తమ పార్టీ మద్దతు ఉందన్నారు. సమావేశంలో నాయకులు గుమ్మడిరాజు సంబయ్య, జీడి సోమయ్య, అనంతోజు రజిత, కలింగరాజు, సారయ్య తదితరులు ఉన్నారు.

సదా మీ సేవలో
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!
ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.
బ్రాంచ్ మేనేజర్ ఖమ్మం
మహబూబాబాద్ (ఏ.సీ.ఓ) 9985432327
మహబూబాబాద్ (ఎస్.ఆర్) 9491825628
తొర్రూర్. (ఎస్.ఆర్) 8500585626
డిప్యూటి సర్కులేషన్ మేనేజర్, ఖమ్మం 9985411350